తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
07 ఆగస్టు 2025
పేజీలు : 10
Follow :

# ఉద్యమ కెరటం ప్రొఫెసర్ జయశంకర్



తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు -నిధులు- నియామకాలలో తెలంగాణ నష్టపోయిందం టూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని పలువురు కొనియాడారు. బుధవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఉమ్మడి మెదక్ జిల్లా, మహబూబ్ నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మిగతా5లో









### కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో

## ఓటు వేసేలా చర్యలు

### నజరీ నక్షల రూపకల్పనపై సమీక్ష : కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 6 (జనం సాక్షి)** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఓటర్లకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా నజరీ నక్షలను సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన ఈ.ఆర్. ఓ, సహాయ రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్‌ఎంసి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసే విధంగా నజరే నక్షలను రూపొందించాల ని, పోలింగ్ స్టేషన్‌లు, ఆయా వార్డుల బౌండరీల లోపలే ఉండాలని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని మొత్తం 422 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తాము నివసించే ప్రాంతానికి సమీపంలోనే ఓటు వేసేలా మ్యాప్‌లు రూపొందించాలని సూచించారు. జీహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న 116 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఇప్పటికే తయారు చేసిన నజరీ నక్షలను ఈ సందర్భంగా పరిశీలించారు. నజరీ నక్షల రూపకల్పన సమయంలో సహజసిద్ధమైన కాలనీ, గ్రామ బౌండరీలను దాటి ఓటర్లను ఇతర ప్రాంతాలకు తరలించకుండా, తాము నివసించే గ్రామం, కాలనీలోనే ఓటు వియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయి నజరి నక్ష మ్యాప్‌ను

### ప్రమాదాలకు నిలయాలుగా..

## స్కూల్ బస్సులు



- ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పర్మిట్ అనుమతి లేకున్నా.. యథేచ్ఛంగా రోడ్లపైకి బస్సులు
- తూతూ మంత్రంగా రవాణా శాఖ అధికారుల తనిఖీలు
- ఫిర్యాదు చేసినా.. పట్టించుకోని అధికారులు






**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 6 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జోగులాంబ గద్వాల జిల్లాలో రెండు మూడు రోజులకు ఒకసారి ప్రైవేటు స్కూల్ బస్సులు యాక్సిడెంట్ కావడం, డ్రైవర్లు మత్తు పానీయాలను సేకరించి బస్సులు నడపడం, బ్రేకులు ఫెయిల్ అయి జనాల మీదికి దూచుక పోవడం లాంటివి జోగులాంబ గద్వాల జిల్లాలో ఇది సర్వసాధారణం గద్వాల జిల్లా అంటేనే ప్రైవేటు బస్సుల ప్రమాదానికి నిలయంగా మారాయని ఆరోపణలు ఉన్నాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని గద్వాల నోబెల్ స్కూల్ చెందిన బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతుండంతో గోనుపాడు గ్రామస్తులు వాహనదారులు స్కూల్ బస్సును నిలిపివేశారు. డ్రైవర్ మధ్యం మత్తులో ఉన్నట్లుగా అనుమానం రావడంతో స్కూల్ యాజమాన్యానికి సమాచారం అందించారు. బస్సులో దాదాపు 70 నుండి 80 మంది పిల్లలు ఉన్నారు. అదే విధంగా జిల్లాలో ప్రైవేటు స్కూల్ బస్సులలో పరిమిత సీట్ల కన్నా ఎక్కువ మంది విద్యార్థులను గొర్రెల మందలాగా తరలిస్తున్నారనీ, వాటి పైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు విన్నవిస్తే కూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రమాదాలు జరిగితే ప్రాణాలు గాల్లో కలిసిపోయినట్టే, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లకు పలుమార్లు విన్నవిస్తూ విన్నతులు ఇస్తే కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం అని వాపోతున్నారు. మిగతా 2లో..

### నిబంధనలు పాటించని స్కూల్ బస్సులను తక్షణమే సీజ్ చేయాలి

**- విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్**

తక్షణమే జిల్లాలో ఉన్నటువంటి అన్ని స్కూల్ బస్సులను తనిఖీలు చేసి ఫేక్ సర్టిఫికెట్లతో నడుపుతున్న వాటిని తక్షణమే సీజ్ చేయాలని, ఆ స్కూల్ యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు.

## మహమ్మదాబాద్ గిరిజన హాస్టల్‌పై ఏసీబీ దాడులు



**నర్సాపూర్ ఆగస్టు 06 (జనం సాక్షి)** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గిరిజన ఆశ్రమ వసతి గృహములో సాధారణంగా తనిఖీలు చేయడం జరిగిందని మెదక్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని మహమ్మదాబాద్ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహములో ఏసీబి అధికారులు బుధవారం రోజున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి సుదర్శన్ మాట్లాడుతూ పరిసరాలు విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్లు పరిశుభ్రమగా లేవన్నారు. పలు రికార్డులు కూడా పూర్తి వివరాలు నమోదు చేయలేదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఆయన అన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ మొత్తం లేదని వంటగది అపరిశుభ్రంగా ఉందన్నారు. వసతి గృహం ఇన్చార్జి వార్డెన్ నుండి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని, సేకరించిన పూర్తి వివరాలను మొత్తం నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని ఏసీబీ డిఎస్పి సుదర్శన్ తెలిపారు.ఈ తనిఖీలో ఆయన వెంట సీఐ రమేష్ వెంకటేశ్వర్లు తూనికలు కొలతల శాఖ ఫుడ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది ఉన్నారు.

## కొల్లాపూర్ పీజీ సెంటర్ అధ్యాపకుడు పోలోజు ప్రదీప్ కుమార్‌కు డాక్టరేట్



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి)**
పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో ఎంబీఏ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడు డా. పోలోజు ప్రదీప్ కుమార్ ఉస్మాని యా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఏ స్టడీ ఆన్ ట్రేనింగ్ స్ట్రాటజీస్ విత్ ఈక్విటీ ఆప్షన్స్ టూ మేనేజ్ ప్రైస్ రిస్క్ అనే అంశంపై ఆయన తన పరిశోధన ప్రొఫెసర్ ఆర్. వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో విజయవం తంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాసులు, రిజిస్ట్రార్ ప్రొఫె సర్ రమేష్ బాబు, కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రధానాచార్యులు డా.మార్క్ పోలోనియస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, తన స్వగ్రామమైన రేవల్లి గ్రామ ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. డా. ప్రదీప్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన పరిశోధన సాఫల్యం పట్ల సంతోషంగా ఉన్నానని, ఇది విద్యారంగంలో మరింత ముందుకెళ్లేందుకు ప్రోత్సాహకరంగా నిలుస్తుందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**చిలప్ చేడ్,06 ఆగస్టు జనంసాక్షి :** మండలంలోని ఫైజాబాద్ గ్రామానికి చెందిన మ్యాకల రవి రూ. 14 వేలు మ్యాకల శ్రీనుకి 60వేలు ముఖ్యమంత్రి సహాయనిధి ఆవుల రాజిరెడ్డి సహకారంతో వచ్చిన చెక్కులను బుధవారం వారి కుటుంబీ కులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి శశికాంత్, శ్రీనివాస్ రెడ్డి,ఘనోరే నగేష్, అంతిరెడ్డిగారి నర్సింహారెడ్డి, టేకుల బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, వంజరి రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

- ఏవో రాజశేఖర్ గౌడ్

**చిలప్ చేడ్,06ఆగస్టు జనంసాక్షి :**
ఆయిల్ ఫామ్ పంటల సాగుతో రైతులకు అధిక దిగుబడి వచ్చి లాభాలు చేకూరుతాయని వీలున్న రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగుపై దృష్టి సారించి రైతులు అధిక దిగుబడి సాధించి రైతులు లాభాల బాటలో నడవాలని ఏవో రాజశేఖర్ గౌడ్ అన్నారు. చిలప్ చేడ్ మండలంలోని గంగారం శివారులో ఆయిల్‌పామ్ మొక్కలు నాటేందుకు రైతులకు అవగాహన కల్పించారు. చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందన్నారు. 30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుంది అన్నారు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలు కు ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చు అన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టంకు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గంగారం గ్రామం రైతు శ్రీనివాస్ రెడ్డితో 5 ఎకరాల 30 గంటలకు ఆయిల్ పామ్ సాగుకి ఆన్లైన్ ద్వారా డిడి కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్ ఏఈవోలు కృష్ణవేణి ,అనిత, లీవ్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్, ఆగస్ట్ 06 (జనంసాక్షి)**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో బుధవారం భీమదేవరపల్లి మండల స్థాయి బీఆర్ఎస్ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. గత కేసీఆర్ ప్రభు త్వం హయాంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమై నదని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ప్రమాదాలకు నిలయాలుగా స్కూల్ బస్సులు



**ఫిర్యాదు చేసినా.. పట్టించుకోని అధికారులు**

గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రయివేట్ స్కూల్ యజమాన్యాలు బస్సులను విచ్చలవిడిగా నడిపిస్తున్నారనీ, వాటికి ఏ పరిమితులు లేవనీ, సక్రమంగా లేవు నకిలీ ఇన్సూరెన్సుతో రోడ్లమీద బస్సులు విహరిస్తున్నాయనీ, గతంలో విద్యార్థి సంఘాల నాయకులు మద్యం మత్తులో బస్సులు నడుపుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేస్తే ఐజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్ యజమాన్యం విద్యార్థుల నాయకులపై దాడి చేయడానికి డ్రైవర్లను ఉసిగొలిపినటువంటి పరిస్థితులు ఈ జిల్లాలో ఉన్నాయని, ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు బహిరంగంగానే మేము ఎవరినైనా డబ్బులతో మేనేజ్ చేస్తామని చెప్పుకుంటున్నారనీ, అధికారులు కూడా డబ్బుల మత్తులో ఉండి తనిఖీలు తూతూ మంత్రంగా చేస్తున్నారని, ఫేక్ సర్టిఫికెట్లతో బస్సులను నడుపుతున్న కూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఇన్సూరెన్స్ లేకుండా రోడ్డుపైకి వచ్చి ఒక వ్యక్తి ప్రాణాలను తీసుకున్నదనీ, ప్రైవేటు స్కూల్ బస్సులు రోడ్డుపై వస్తున్నాయంటే బాటసారులు, ప్రజలు జంకుతున్నా రని, రోడ్డు పక్కన వెళుతున్న కూడా మనుషుల మీదికి వచ్చి మనుషులపై బస్సులను ఎక్కించిన యజమాన్యం వారి పలుకుబడితో కేసులు లేకుండా మాఫీ చేస్తున్నారని, దీని అర్థం ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పర్మిట్ అనుమతి, రోడ్ టాక్స్‌లు లేకున్న రోడ్లపైన బస్సులు యథేచ్చంగా తిరుగుతున్నాయి అంటే కారణం డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులేనని చర్చించుకుంటున్నారు.

గద్వాల, శాంతినగర్,ఉండవెల్లి, మానవపాడు, గట్టు,ధరూరు, ఎర్రవల్లి ఇటిక్యాల, రాజోలి, మల్దకల్ మండలాల పరిధిలోని గ్రామాలతోపాటు ఇటీవల ఐజ మండలంలోని ప్రయివేట్ స్కూల్స్ శ్రీకృష్ణవేణి, న్యూ గీతాంజలి, చైతన్య స్కూళ్ల యజమాన్యాలు సీట్ల పరిమితి కన్నా ఎక్కువ మంది విద్యార్థులను గొర్ల మందలాగా తరలిస్తుంటే, అధికారులకు ఫిర్యాదు చేస్తే కూడా పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యమే నకిలీ ఎరువుల అమ్మకాలు : సిపిఎం



**కొమురవెల్లి (జనం సాక్షి)**
కొమురవెల్లి మండలంలోని నకిలీ ఎరువు బస్తాలు వాడి వరి పంటలు నష్టపోయిన రైతులకు కంపెనీ యాజమాన్యం నష్ట పరి హారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గౌరయ పల్లిలో భూమి అగ్రో కంపెనీ భూ లాబ్ అనే నకిలీ ఎరువు బస్తాలు వాడిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే నకిలీ కంపెనీల ఎరువు బస్తాల దందా గ్రామాల్లో కొనసాగు తుందని తెలిపారు. అధిక లాభాల కోసం ఫర్టిలైజర్ షాపుల యజమానులు ఈ ఎరువు లను రైతులకు అంటగడుతున్నారని చెప్పారు.
ఈ ఎరువులు వాడిన వరి పంటలు ఎదగక రైతులు ఆవేదన చెందుతున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. గౌరయపల్లిలో కొయ్యడ శ్రీనివాస్ వరి పొలంలో నకిలీ ఎరువులు వాడిన వరి పంట ఎదగడం లేదని, పిలకలు రావడం లేదని తెలిపారు. ఈ ఎరువులు వాడిన రైతులు మండల వ్యాప్తంగా ఉన్నారని వాళ్లకు కంపెనీ యాజమాన్యం ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నకిలీ ఎరువు బస్తాల దందాను అరికట్టేందు కు వ్యవసాయ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. వ్యవసాయ అధికారుల కనుసన్నల్లోనే నకిలీ ఎరువుల దందా కొనసాగు తుందని, అందువల్లే ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిం చారు. పైగా కంపెనీ ఓ ఫామ్ ఉందంటూ ఏవో రైతులను తప్పుదోవ పట్టించడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మండి పడ్డారు. జిల్లా ఉన్న తాధికారులు ,రాష్ట్ర ప్రభు త్వం స్పందించి ఈ నకిలీ ఎరువుల బెడద నుంచి రైతులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకుంటే ఈ నకిలీ కంపెనీ ఎరువులు వాడిన రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షకు దిగుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, మండల నాయకు లు కర్రోళ్ల ఎల్లయ్య, నూకల శ్రీనివాస్, తాడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ద్విచక్ర వాహన వేలం

**హుస్నాబాద్, ఆగస్ట్ 06 (జనంసాక్షి)**
హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం రోజున వేలంపాట నిర్వహించనున్నట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పట్టుబడిన ఒక హీరో హోండా ద్విచక్ర వాహనం కు గురువారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు.
ఆసక్తి గల వారు ఎక్సైజ్ స్టేషన్ లో రశీదు పొంది వేలంపాట లో పాల్గొనవచ్చున్నారు.

# బాధితులకు సఖి కేంద్రం అండగా నిలవాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** బాధితులకు సఖి కేంద్రం అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న సఖి కేంద్రాన్ని బుధ వారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలిం చారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపా యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై సఖి కేంద్రానికి వచ్చే బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం చేయాలని సఖీ నిర్వాహకు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకులు పాల్గొన్నారు.



**ఫిజియోథెరపీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**

ఫిజియో థెరపీని నిర్వహించి ఆరోగ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం నారాయణపేట భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ క్యాంపును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ సేవలు పొందుతున్న దివ్యాంగురాలైన విద్యార్థినీ తండ్రి తో మాట్లాడినారు. ప్రతిరోజు విద్యార్థిని పాఠశాలకు పంపటానికి విద్యార్థి తండ్రితో సూచించారు. వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ సేవలు పొంద వలసిందిగా సూచించారు. భవిత కేంద్రంలో జరుగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. తొందరగా సివిల్ వర్క్ అన్నీ కూడా పూర్తి చేయడానికి భవిత కేంద్రంలోని గోడలపైన బొమ్మలు వేయటానికి చర్యలు తీసుకోవాల్సిందిగా డిఇఓ గోవిందరాజు, ఇంజనీర్ రాములుకు సూచించారు.

# బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్



**చిలప్ చేడ్, 06 ఆగస్టు జనంసాక్షి :**
మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. అజ్జమర్రి గ్రామానికి 11 సంవత్సరాల్లో కేంద్రం నుంచి సీసీ రోడ్లు స్మశాన వాటిక వన నర్సరీ డంపింగ్ యార్డ్ పీఎం కిసాన్ ద్వారా రూ.2000 గురించి వివరిస్తూ కొత్త సిసి రోడ్డు గురించి కేంద్రం నుంచి వచ్చిన నిధుల గురించి వివరించడం జరిగింది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి, ఎంపీటీసీ, జడ్పిటిసి, అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ ఎలక్షన్లో బిజెపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మెదక్ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్ అజ్జమర్రి బూత్ అధ్యక్షుడు బాయికాడి అశోక్ చిలప్ చేడ్ మండల బిజెపి అధ్యక్షులు మల్కనీ నగేష్ మండల ప్రధాన కార్యదర్శి లస్కరి వెంకటేశం మండల మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మండల బీజేవైఎం అధ్యక్షులు శివశంకర్ మండల ఎస్టి మోర్చా అధ్యక్షులు రమేష్ నాయక్ సీనియర్ నాయకులు ఈశ్వర్ నీరుడి మల్లేశం సాకలి మహేష్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పెంటేనాయక్ అశోక్ మల్లేశం మాజీ భూత్ అధ్యక్షులు యాదగిరి,యాదగిరి,విట్య నాయక్,మల్లేశం యాదగిరి మహిపాల్ మల్లేశం అజ్జమర్రి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్లు కాంగ్రెస్ డ్రామా

**- మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం - జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్**

**- చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర కేబినేట్‌లో రిజర్వేషన్లు అమలు చేయాలి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** అమలుకు సాధ్యం కానీ 42 శాతం బిసి రిజర్వేషన్లు కేవలం కాంగ్రెస్ డ్రామా అని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం నారాయణపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కెంచే శ్రీనివాసులు, పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్, మండల మాజీ అధ్య క్షుడు సాయిబన్నతో కలిసి మాట్లాడుతూ బిసిల పట్ల కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి లేదని ముఖ్యంగా మైనార్టీ ముస్లింలపై అసలే చిత్తశుద్ధి లేదని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ బిసిలను మోసం చేస్తున్నదని అన్నారు. 43 శాతం బిసి రిజర్వేషన్లు అని చెప్పి అందులో స్పష్టంగా ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని పేర్కొనడం చూస్తే కాంగ్రెస్‌కు బిసిల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు 80 శాతం ఉన్న బిసిలకు 32 శాతం రిజర్వేషన్లు ఇస్తామ నడం ఎవరిని సంతూ ష్టికటించడానికి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడూ దేశ ప్రధానిని బిసినీ చేయలేదనీ ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క బిసిని ముఖ్యమంత్రిని చేయలేదనీ గుర్తు చేశారు. కానీ బిజెపి బిసి నాయకుడు నరేంద్ర మోడీ నీ దేశ ప్రధానినీ చేసిందనీ ఒక ముస్లిం అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేసిందనీ కేంద్ర కేబినెట్‌లో అగ్ర బాగం బిసి,దళితులకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత బిజేపిది అని అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తామన్న రిజర్వేష్లను తొలగిస్తే మద్దతు ఇచ్చేందుకు బిజెపి సిద్దంగా ఉందని అన్నారు. కానీ దొంగాటకం ఆడుతూ బిజెపి రిజర్వేషన్లు అడ్డుకుంటుం దనీ నెపం నెట్టినా ప్రజలు విశ్వసించరనీ అన్నారు. కాంగ్రెస్ కుటిల నీతిని బిసిలు,ముస్లింలు గుర్తించారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.






# నేటితరం విద్యార్థులకు రెవెన్యూ డివిజన్ ఆవశ్యకతను వివరించాలి

**- జేపీసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**

**- 12న జరిగే బంద్‌కు ప్రైవేట్ విద్యాసంస్థల మద్దతు కోరిన జేపీసీ నాయకులు**

**చేర్యాల ఆగస్టు 06 (జనంసాక్షి) :** నేటి తరం విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు అందించడం కోసం జేఏసీ ఇచ్చే పిలుపులో భాగస్వాములై ఈనెల 12వ తేదీన జరిగే చేర్యాల ప్రాంత విద్యాసంస్థల బందుకు సంపూర్ణంగా సహకరించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థల యజమాన్యాల సంఘం అధ్యక్షులు తౌట రామాంజనేయులు, మట్ట దేవేందర్ రెడ్డి, ఎండి అక్బర్ అలీ, పోతన అనిల్ కుమార్, కాపర్తి రాజేశం, చాడగొండ మల్లారెడ్డి లను కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎంతో ఉన్నతంగా వైభవంగా ఉన్నటువంటి చేర్యాల ప్రాంతం నేడు తన ఉనికిని అస్తిత్వాన్ని పూర్తిగా కోల్పోయి ఆత్మగౌరవం కోసం పోరాడే దుస్థితి కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ సాధించే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ మహత్తరమైనటువంటి కార్యక్రమంలో ఈ ప్రాంత బిడ్డలుగా నేటి తరం విద్యార్థి లోకానికి చక్కటి భవిష్యత్తు అందించడం కోసం 12న జేఏసీ తలపెట్టిన విద్యాసంస్థల బంధు పిలుపులో సంపూర్ణంగా పాల్గొని భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందే అశోక్, అందే బీరయ్య, గడిపే బాలనర్సయ్య, సుందరగిరి భాస్కర్, కరెడ్ల రాజిరెడ్డి,పెంద్యాల రాజు, వలబోజు నరసింహాచారి, పోలోజు వెంకటాద్రి, గడిపె రవి, కత్తుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రుణమాఫీ హామీని నిలబెట్టుకొని చేతకాని కాంగ్రెస్ దద్దమ్మ ప్రభుత్వం**

**- మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి**

**నంగునూరు, ఆగస్టు 6, (జనం సాక్షి)**

రాష్ట్రంలో రైతులను హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని,రుణమాఫీ హామీని నెరవేర్చలేదని,రైతులను రహకొమరవెల్లి మల్లన్నపై ఒట్టు వేసి మరీ రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్లు అన్నారు. నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూనంగునూరు మండలలో మొత్తం 12,230 మంది రైతులు రుణాలు తీసుకోగా, కేవలం 5,663 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, రూ 2లక్షల లోపు తీసుకున్న మిగిలిన 2,946 రైతులకు రుణమాఫీ కాలేదని, రూ.2లక్షల పై ఉన్న రుణం తీసుకున్న 3623రైతులకు రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు. మండలంలో 46 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ పూర్తి చేసి, మిగతా 54 శాతం మందిని ప్రభుత్వంపట్టించుకోలేదని ఆయన విమర్శించారు.రుణమాఫీ జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం అబద్ధమని, రైతులను మోసం చేశారని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చిందని, రైతులకు నేరుగా సంక్షేమ పథకాలు అందేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లి చిన్న మల్లయ్య, నాయకులు కర్ణకంటి వేణు, కనకయ్య, శ్రీకాంత్, రచ్చ సిద్ధు, సిద్దేశ్వర్ గౌడ్, అనిల్, చింటూ గౌడ్లు,బన్నీ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# వంట గ్యాస్ లీకేజీతో మంటలు

- ఏడాకులపల్లిలో ముగ్గురు వ్యక్తులకు గాయాలు
- క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో జహీరాబాద్
- ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- క్షతగాత్రులను పరామర్శించిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు







**ఝరాసంగం, ఆగస్టు 6 (జనం సాక్షి):**
మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామంలో సిలిండర్ లీక్ కావడంతో మంటలు చెలరేగి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం వృద్ధురాలు గొర్రెకంటి శంకరమ్మ బుధవారం ఉదయం వంట చేసుకుంటున్న సమయంలో ఎల్పీజీ సిలిండర్ నుంచి గ్యాస్ లీకేజ్ కారణంగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో వృద్ధురాలు నీళ్ళతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలు తీవ్రతరం అవడంతో ఆమెకు సహాయపడేందుకు వచ్చిన ఇద్దరు కుమారులు ప్రభు, విఠల్ కూడా మంటలో గాయపడ్డారు. మంటలు పెరగక ముందే ముగ్గురూ ఇల్లు విడిచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. గాయపడిన వారిని ప్రాథమిక చికిత్స కోసం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు నాయకులతో కలిసి ఆసుపత్రి కి చేరుకుని జరిగిన సంఘటన గురించి కుటుంబ సభ్యులను ,గ్రామస్తులను అడిగి తెలుసుకునారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రి కి తరలించారు. ఎమ్మెల్యే జిల్లా డాక్టర్ లతో ఫోన్ మాట్లాడుతూ క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఎవరు అధైర్యపడొద్దు అని, అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఝరాసంగం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం నాయకులు ఉన్నారు.

## డయాగ్నస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట ఆగస్టు 6(జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన ఇలైట్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని తక్కువ ధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. అనంతరం డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు భావన,కిరణ్ గౌడ్ లు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్ళడం అవసరం రాకుండా ఇక్కడే అన్ని రకాల పరీక్షలు నిర్వహించేలా ఆధునిక పరికరాలు, నిపుణుల సేవల ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు అత్యాధునిక డయాగ్నస్టిక్స్ సెంటర్‌ను ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుమిత్రా సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్, బిఆర్ఎస్ నాయకులు బరాడి శివ, ధనంజయ గౌడ్, పాండు నాయక్, నిర్వహకులు రాములు గౌడ్, భాస్కర్ గౌడ్, భరత్ గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ క్రైమ్ డీఎస్పి సుభాష్ చంద్రబోస్



**నర్సాపూర్ ఆగస్టు 6 (జనం సాక్షి)**
సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డీఎస్పి సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం నాడు నర్సాపూర్ పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల నుండి మిమ్మల్ని మీరు ఎలా కాపాడుకోవాలని అనుమానస్పద లింకులను ఎలా నివారించాలని అవగానే కల్పించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, ఎస్ఐ లింగం ఎల్లంకి కాలేజీ ప్రిన్సిపాల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో దీక్షలో అందే నాని, చింతల మల్లేశం

**చేర్యాల ఆగస్టు 06 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్టంలో బిసి బిల్లు 44శాతం రిజర్వేషన్ చట్టసభల్లో అమలుకై బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఏఐసీసీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బీసి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జుజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బుధవారం రోజు దీక్షలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం యువజన నాయకులు అందె నాని కురుమ, చింతల మల్లేశం ముదిరాజ్ తోపాటు చేర్యాల ప్రాంతం నుండి భారీగా బీసీ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

కుటుంబానికి అండగా ఉంటానని హామీ



**సదాశివపేట ఆగస్ట్ 6(జనం సాక్షి)**
సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నర్సింలు అనారోగ్యంతో సంగారెడ్డి పట్టణంలోని గోకుల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బుధవారం నర్సింలును పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకొని, అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. హాస్పిటల్‌కు అయ్యే ఖర్చును పూర్తిగా తానే భరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయనతో పాటు నాయకులు డాక్టర్ శ్రీహరి, ఆర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్, మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల చిన్న, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు మేలు

- అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి



**సంగారెడ్డి ఆగస్టు 6 (జనం సాక్షి)**
తల్లి పాలు బిడ్డకు మేలు చేస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్దచెల్మెడ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి హాజరై మాట్లాడారు. ప్రసూతి అయిన వెంటనే బిడ్డకు మురుపాలు పట్టించాలని సూచించారు. తల్లి పాలలో బిడ్డకు కావలసినన్ని పోషకాలు ఉంటాయని తెలిపారు. పిల్లల తల్లులకు, గర్భిణులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్, అంగన్వాడి ఉపాధ్యాయులు రేణుక, శాంతమ్మ, ఆయమ్మ అనిత, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## వరి పంట చిరు సంచుల రకాల పరిశీలన

- ఏరువాక శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ

**చిలప్ చేడ్,06ఆగస్టు జనంసాక్షి :**
మండలంలోని చిట్కుల్ గ్రామంలో తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం (ఏరువాక కేంద్రం) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, డా.అరుణ వ్యవసాయ పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ముఖ్యంగా వరి పంటలో ప్రస్తుతం చిరు సంచుల ప్రయోగ దశలో ఉన్న కునారం పరిశోధన స్థానం నుండి కెఎన్ఎం -12368 అనే వరి రకం పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు టి నవీన్ కుమార్, తలారి శ్రీరాములు, గాండ్ల సాయిప్రసాద్, తలారి కృష్ణ,యంగ్ ప్రొఫెషనల్ వైపి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు .



## సాండ్ బజార్ సందర్శించిన కలెక్టర్



**సంగారెడ్డి, ఆగస్టు 6 (జనం సాక్షి)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అందోల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంతో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్, ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐఈఆర్‌పి అధికారి విజయ చారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కెరటం ప్రొఫెసర్ జయశంకర్

**కర్మయోగి ఆచార్య జయశంకర్**
**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, ఆగస్టు 06 (జనంసాక్షి):** తెలంగాణ సాధన కోసం జీవితకాలం పరితపించిన కర్మయోగి ఆచార్య జయశంకర్ సార్ అని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గుర్తుజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో గల బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ ఆవరణలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ ఉచ్వాస, నిశ్వాసలంతా తెలంగాణ జీవితమై బ్రతికారని అన్నారు. నాయకులు గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, పరంజ్యోతి, గులాం ఖాదర్, రఘువర్ధన్ రెడ్డి, జాత్రు నాయక్, మాధవ రెడ్డి,నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, రహీం ఇమ్రాన్ దేగ మహేశ్వర్ రెడ్డి, నీల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన రాజ్ కుమార్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి స్థానికులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.




**మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో** జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అధ్యాపకులు హరిశ్చంద్ర, తిరుపతి, నర్సోజి, జహంగీర్, లింగప్ప, బాలరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి, రమేష్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**జయశంకర్ ఆశయ సాధనాలను కొనసాగిద్దాం**
**- మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పిలుపు**



**మక్తల్, ఆగస్టు 06 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి నివాసంలో నిర్వహించిన జయశంకర్ సార్ జయంతి వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, మాజీ కౌన్సిలర్ అన్వర్‌హుస్సేన్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన జయశంకర్**
**- సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్**

**మఖ్తల్, ఆగస్టు 06 (జనంసాక్షి)**
తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణ ప్రజల జీవితాలు బాగుపడతాయని, రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని తెలుగు ఉపన్యాసకులు, సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడారు.



**సిసలైన తెలంగాణ సాధకులు జయశంకర్, గద్దర్**

**మక్తల్, ఆగస్టు 06 ( జనంసాక్షి)**
సిసలైన తెలంగాణ సాధకులు ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా గాయకుడు గద్దర్ అని మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, గొల్లపల్లి నారాయణ, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, కల్లూరి గోవర్ధన్, టీవీ9 వెంకటేష్, బోయ నరసింహ, రంజిత్ రెడ్డి, ఫయాజ్, శాలం, మహేష్, శంషాద్దీన్, అబ్దుల్ రెహమాన్, నీలాగౌడ్, మహమ్మద్ అఫ్రోజ్, కర్రెమ్ అంజప్ప, వెంకట్ రాములు, జుట్ల అంజప్ప, మొగులప్ప, సురేష్, మీస్కిన్ నాగరాజ్, రఫ్, అశోక్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రెనివట్ల గ్రామంలో..**



**మద్దూరు ఆగస్టు 6 (జనంసాక్షి) :** మద్దూర్ మండల పరిధిలోని రెనివట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, ఉపాధ్యాయ బృందం వీరయ్య, బాలరాజ్, బ్రహ్మయ్య, సాయి కుమార్, భాను ప్రకాష్, రాజేష్, సలాఉద్దీన్‌లు పాల్గొన్నారు.

**మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 6 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్లు మల్లికార్జున్ గౌడ్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ లు, నాయకులతో బుధవారం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్కే. శ్రీనివాస్, భీమరి.కిషోర్ అంకం. చంద్రకళ మాయ మల్లేశం, నాయకులు లింగారెడ్డి, మోచి. కిషన్, రవి,మమ్మద్, ఇస్మాయిల్, జుబేర్ అహ్మద్, మోహన్ నాయక్, కిరణ్ భువన్ పాల్గొన్నారు.

**కల్వకుర్తి వైఆర్ఎం జూనియర్ డిగ్రీ కళాశాలలో**

**కల్వకుర్తి ఆగస్ట్ 06(జనం సాక్షి)**
కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఎం జూనియర్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ మార్గదర్శకుడు ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్ని




## స్వరాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త అని రాష్ట్ర ఏర్పాటులో ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్ట రేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్‌లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి నారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్,



ఎస్. సి వెల్ఫేర్ అధికారి ఉమాపతి, డి.పి.ఆర్.ఓ. రషీద్, సిపి.ఓ. యోగానంద్,డి. వై. ఎస్. ఓ. వెంకటేష్,వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఈశ్వర్ రెడ్డి, అధికారులు ఎ.ఓ. జయసుధ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది,వార్డెన్ లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిది

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

అందోల్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వప్న సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శిగా నిలిచారన్నారు. రైతుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు.



కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ లెక్చరర్ గోపాల్‌ని లెక్చరర్స్ శాలువాతో సన్మానించారు.



**నంగునూరు తహశీల్దారు కార్యాలయంలో** ఆచార్య జయశంకర్ చిత్రపటానికి తహశీల్దార్ జి సరిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, గిర్దావర్ లింగం పాల్గొన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో**



**సంగారెడ్డి (జనంసాక్షి):** ఆచార్య జయశంకర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కంది ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు నిర్వహించారు.

**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో**



**పాపన్నపేట, ఆగస్టు 06 (జనంసాక్షి) :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి ఎంపీడీఓ విష్ణువర్ధన్,సిబ్బందితో కలిసి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని, స్వరాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. సిబ్బంది కృష్ణ, వెంకటేశం, మహేందర్,వంశీ,వేణు ఉన్నారు.

**ఉర్కొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఎంపీడీవో కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీఓ లక్ష్మణ్, తరుణ్, ఏ. ఈ. హౌజింగ్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి**



**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 6 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆఫీస్‌లో జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్, ఎమ్మెల్యే కూచకుళ్ల దామోదర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ కార్యాలయంలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని నివాళులు అర్పి ంచారు. దీని పట్ల బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి హర్షం వ్యక్తం చేశారు.

**మల్దకల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో** ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కార్యాలయంలోని ఆయన చిత్రపటానికి తహసిల్దార్ రూప్నీరాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మొదటి నుండి జయశంకర్ అండగా ఉన్నారన్నారు. మండల పరిషత్ సూపరింటెంట్ పెద్ద నరసన్న,ఆఫీస్ మధు, అసిస్టెంట్ సీనియర్ కరీం,సూర్య ప్రకాశ్ రెడ్డి, తిరుపతిరెడ్డి,ఏఆర్ ఐ మహేందర్,ఎంపీఓ రాజశేఖర్, బాబా,చౌహాన్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.





## అందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**సంగారెడ్డి ఆగస్టు 6 (జనం సాక్షి)**
ఆందోల్ ఆర్డీవో కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ ప్రావిణ్య అందోల్ లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న, వైద్య ,విద్య, రవాణా, పునరావా స పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు రిజిస్టబు పట్టికను, ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్‌గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యసన ప్రగతిని తరచూ మూల్యాంకనం చేయాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శివ్వంపేట ఆగస్ట్ 6 జనంసాక్షి :**



వినియోగదాలకు, రైతులకు తెలియజేయునది ఏమనగా విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ఈ నెల 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు132 కేవీ మనోహరాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ లో తలెత్తిన సాంకేతిక కారణాలవల్ల మరమ్మత్తులు చేయడం జరుగుతుంది. కాబట్టి శివ్వంపేట మండల పరిధిలోని గోమారం, సికింద్లాపూర్, చండీ, శభాష్ పల్లి, దంతాన్ పల్లి, గుండ్లపల్లి గ్రామాలలోని 33/11 విద్యుత్ సబ్ స్టేషన్లకు త్రీఫేస్ సప్లై నిలిపివేయబడుతుందని ఇన్చార్జి నరేందర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయంపై వివరించారు. ఈ మరమ్మతులకు రైతులు, వినియోగదారులు తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు

**- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు**

**- జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకీదేవి**

**నంగునూర్, ఆగస్టు 6 (జనం సాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని, క్షణికావేశంలో ఎవరూ తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని మండల ప్రత్యేక అధికారి డిపిఓ దేవకీదేవి సూచించారు. నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మప్ప, ఎమ్మార్వో సరితతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలానికి ఇప్పటివరకు 694 లాగిన్ లలో 512 మందికి ఇళు మంజూరు కాగా, 182 వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు అవుతున్నాయని, లబ్ధిదారులు తొందరపడకుండా వేచి ఉండాలని కోరారు. ప్రస్తుతానికి 292 మందికి ముగ్గు పోయాగా, 19 మంది బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశారని తెలిపారు. తొలి విడతగా రూ. 1,00,000 మంజూరు కాగా, ఇళ్ల నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఉచిత ఇసుక తహసీల్దార్ ద్వారా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ వివేక్ కూడా పాల్గొన్నారు.



# రెడ్డిపల్లి పీహెచ్‌సీ వైద్య సేవలు భేష్

**సమయ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల, వైద్యాధికారుల తీరు అభినందనీయం**

**కలెక్టర్ రాహుల్ రాజ్**

**నర్సాపూర్ ఆగస్టు 06 (జనం సాక్షి)**
నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగం పెంచాలని, సత్ఫలితాలను ఇచ్చే దిశగాప్రత్యేక పాశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం నర్సాపూర్ రెడ్డిపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్, మందుల స్టాక్ వివరాలు, సుదీర్ఘంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం దశలవారీగా బిల్లు జమ చేస్తారని సొంతింటి కల నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి డ్రై డే యాక్టివిటీ పటిష్టంగా అమలు కావాలని నీరు నిలవ ఉండకూడదని, దోమలు వృద్ధి చెందకూడదని, మలేరియా డెంగ్యూ జిల్లాలో దరిదాపులు కూడా రాకూడదని ప్రజారోగ్యాన్ని రక్షించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. నీరు నిల్వ ఉన్న పాత టైర్లు, గోళాలు, ఆయన పరిశీలించి దగ్గరుండి వాటిని



ఖాళీ చేయించారు. క్యూలెక్స్ ఎనాపిల్స్ దోమల వల్ల మలేరియా డెంగ్యూ జ్వరాలు సోకుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో మధులత ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాగపురి గ్రామంలో ఇంటింటికి బిజేపి



**చేర్యాల ఆగష్టు 06 (జనంసాక్షి) :**
చేర్యాల మండలం నాగపురి గ్రామంలో చేర్యాల బిజెపి మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవ్ గౌడ్ అధ్యక్షతన చేర్యాల మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ చారి ఆధ్వర్యంలో బుధవారం బిజెపి పార్టీ తలపెట్టిన ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాగపురి గ్రామంలో పాల్గొని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులు, పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలం గడుపుతూ గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి స్థానిక ఎలక్షన్ నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలంటే బిజెపి పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాగపురి గ్రామ బిజెపి నాయకులు కేతోజు సాయికుమార్ చారి, ఆవుల సందీప్, ఆవుల నవీన్ కుమార్, దేవులపల్లి శ్రీకాంత్, సట్టా మల్లికార్జున్, కురాకుల అర్జున్ , చెన్నమల్లు రాజు, బండ కింది నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**- వనపర్తి సీఐ కృష్ణయ్య**



**వనపర్తి బ్యూరో ఆగస్టు 6 జనంసాక్షి**
సైబర్ మోసాల నివారణ పై వనపర్తి జిల్లా సైబర్ సెక్యూరిటీ విభాగం ,ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ జాగ్రొక్త్ సదస్సులో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వనపర్తి సిఐ కృష్ణయ్య,వనపర్తి సైబర్ సెక్యూరిటీ ఎస్సై, రవి ప్రకాష్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు పాల్గొని సైబర్ మోసాలు జరుగు విధానాన్ని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వివరించారు. సైబర్ మోసాలు జరిగే విధానాన్ని ,పిల్లలు సెల్ఫోన్లకు బానిసలు అయ్యే విధానాన్ని నాటికల రూపంలో కళాశాల బాలికలు కళ్లకు కట్టినట్టు ప్రదర్శనలు చేసినారు. సైబర్ వారియర్స్ గా వీరికి ప్రశంసా పత్రాలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి సీఐ మాట్లాడుతూ... సైబర్ మోసాలు నివారించడంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర పోషించాలని సమాజంలో ఉన్న చుట్టుపక్కల వారిని సైబర్ మోసాల పట్ల చైతన్యవంతం చేయాలని సైబర్ మోసాలు ఏ విధంగా జరుగుతాయి అత్యాశకు పోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటాము ఆర్థిక నష్టాలు ఎలా జరుగుతాయని పెద్దలకు తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత సైబర్ వారియర్స్ గా విద్యార్థులపై ఉన్నదని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులకు ఎంతటి ఉపయోగం ఉన్నదో అంతే స్థాయిలో అనర్థాలు కూడా ఉన్నాయని ఎస్సై తెలిపారు. సైబర్ మోసగాళ్ల ద్వారా సమాజంలో అతిపెద్ద ఆర్థిక నష్టం జరుగుతున్నదని దీనిని రూపుమాపణంలో పౌరుల బాధ్యత ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్ వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, మహిళ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఆనంద్ అధ్యాపకులు, కర్ణాకర్ గౌడ్, రాములు, రాజి సైబర్ సెక్యూరిటీ సిబ్బంది, వివిధ అధ్యాపకులు ,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## పాండురంగ మందిరంలో ప్రారంభమైన సప్తహ



**రాయికోడు,ఆగస్టు6,(జనం సాక్షి) :** మండల పరిధిలోని జంబిగి కె గ్రామంలోని శ్రీ పాండురంగ విఠలేశ్వర ఆలయంలో (మూడవ సంవత్సరం) బుధవారం సప్తహ భజన కార్యక్రమం హరికథ బృందం సభ్యులు వామన్ రావు పాటిల్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు కాలకీర్తన హరికథ కాలక్షేపం అనంతరం భజన కీర్తనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిరోజు దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ గ్రామాల్లోని భజన మండలి కళాకారులు భజన మండలి భక్తులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## సీజనల్ వ్యాధిభారిన పడకుండా ముందు చర్యలు : ఎంపీడీవో

**చిలప్ చేడ్, ఆగస్టు 06 (జనంసాక్షి) :**
గ్రామాలలో సీజనల్ వ్యాధి బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు ఇంటి పరిసరాలలో నీటి నిలువలు ఉండకుండా ముందు చర్యగా నీటి తొట్టిలు నీరు నిల్వ ఉండకుండా ప్రజలు ముందు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం బద్రియ తండలో శానిటేషన్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ మోరీల వెంట చల్లించారు. ఎంపీఓ తిరుపతి తాండావాసులు ఉన్నారు.



# ఢిల్లీ ధర్నాలో కాంగ్రెస్ నాయకులు




**కృష్ణ, ఆగస్టు 6 (జనం సాక్షి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,,మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలమేరకు బీసీ లకు 42% రిజర్వేషన్ సాధన పోరాటం కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ధర్నాలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , మాగనూర్ ఆనంద్ , మక్తల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జంతర్ మంతర్ ధర్నాలో పేట కాంగ్రెస్ నాయకులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** బీసీల రిజర్వేషన్ 42 శాతం ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ధర్నాలో నారాయణ పేట కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజు శరాఫ్ ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్నారు.రిజ ర్వేషన్లు సాధిస్తే తెలంగాణ దేశంలోనే తొలి రాష్ట్రం అవుతుందనీ అన్నారు. ఆ ఘనత సిఎం.రేవంత్‌కే దక్కుతుందన్నారు. ఢీల్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలో సరాఫ్ నాగరాజ్‌తో పాటు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షు లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, కొనంగేరీ హన్మంతు, మత్స్య సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.కాంత్ కుమార్ ,మారుతి, బొయ రమేష్ ,ఎద్దుల రాఘ వేంద్ర,సురేందర్, సలామ్ రామచంద్రయ్య, రవి ,రాము ఉషాప్పశ్రీనివాస్ అంజి రెడ్డి పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్‌ను, వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్లను సస్పెండ్ చేయాలి

**- బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య**



**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 6 (జనం సాక్షి)**
ప్రయివేట్ స్కూల్ బస్సులు సీట్ల పరిమితికీ మించి విద్యార్థులను గొర్రెల మందల లాగా తరలిస్తున్న బస్సుల పై పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదని డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్‌ను, వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారము ఐజ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వస్తున్నారు తప్ప ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా అని మాత్రం బయటికి చెప్పడం లేదనీ, నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లతో చాలా బస్సులు నడుస్తున్నాయి వాటిని తనిఖీ చేయడం లేదనీ, ఈ మధ్యకాలంలోనే ఐజకు చెందిన లయోలా స్కూల్ బస్సుకి ఇన్సూరెన్స్ లేకుండానే రోడ్లపైకి వచ్చి ఒక వ్యక్తి ప్రాణాలను తీసిందనీ,ఈ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జిల్లాలో ప్రవేట్ స్కూల్‌ల నుండి ముడుపులు తీసుకొని చూసి చూడకుండా వ్యవహరిస్తున్నా రని జిల్లా అంతట ప్రజలు అనుకుంటున్నారని,ముడుపులు వస్తున్నాయని తనిఖీ చేయడం లేదా అని,ఒకవేళ తనిఖీలు చేస్తే ఇన్సూరెన్స్ లేని బస్సులు రోడ్లపైకి ఎందుకు వస్తున్నాయనీ ,ఎందుకు మనసుల ప్రాణాలు తీస్తున్నాయనీ,నడిగడ్డ లో ఉన్న ప్రైవేట్ స్కూల్ బస్సులకు లిపర్మిట్, ఫిట్నెస్ ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, క్లీనర్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ విండో, విండోలకు జాలీలు లేకున్న రోడ్లమీద దర్జాగా తిరుగుతున్నాయనీ,ఐజ మండలంకు సంబంధించి బస్సులను తనిఖీలు చేయడం మంచిదే మార్పును స్వాగతిస్తున్నాం కాని,నడిగడ్డ లో ఒక ఐజ మండలమే ఉందా..

అక్కడ మాత్రమే ప్రవేట్ స్కూల్ ఉన్నాయా?గద్వాల పట్టణంలో చాలా ప్రైవేట్ స్కూల్ లు ఉన్నాయి, మరి వీటిని ఎందుకు తనిఖీలు చేయడం లేదనీ దీని వెనక ఉన్న మతలబు ఏమిటి అని,వీటికి చాలా కాలం నుండి కూడా ఏ అనుమతులు లేకుండా నడుపుతున్నారనీ, అదేవిధంగా పక్క రాష్ట్రాల నుండి బస్సులు తీసుకొచ్చుకొని కూడా దొంగచాటున నడుపుతున్నారనీ ,వీటిని ఎందుకు సీజ్ చేయడం లేదని, గద్వాల పట్టణం లో,ధరూర్ మండ లంలో, గట్టు మండలంలో, మల్దకల్ మండలంలో, ఉండవల్లి మండలంలో, వడ్డేపల్లి మండలంలో, ఇటిక్యాల మండలలలో ప్రైవేటు స్కూల్ బస్సులు లేవా అని,ఇక్కడ ఎందుకు తనిఖీలు చేయడం లేదని ఆయన అన్నారు.పలుమార్లు సోషల్ మీడియా లో ఐజ మండల కేంద్రంకు చెందినటువంటి శ్రీకృష్ణవేణి ప్రైవేట్ పాఠశాల, శ్రీ చైతన్య, న్యూ గీతాంజలి బస్సుల లో బస్సు డోర్ దగ్గర నిలబడి విద్యార్థులు ప్రయాణిస్తున్నారనీ,దీనిపైన జిల్లా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనీ,గతంలో ఐజ మండల కేంద్రంలో న్యూ గీతాంజలి- కాకతీయ రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్న, అదే విధంగా నవ భారతి స్కూల్ బస్సు కూడా,మొన్ననే జిల్లా కేంద్రంలోని నోబెల్ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి పిల్లలు ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ప్రజలు చూశారని, ప్రజలు చూసి తక్షణం బస్సును ఆఫ్ చేశారనీ,నడిగడ్డలో విమర్శలకు తావివ్వకుండా జిల్లా అంతట నిష్పక్షపాతంగా వ్యవహరించి బస్సులను తనిఖీలు చేయాలని డిటిఓ కి విన్నవిస్తే కూడా చర్యలు తీసుకోవడం లేదనీ, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పై అధికారులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్వి టౌన్ మాజీ ప్రెసిడెంట్ వీరేష్, తులసి గౌడ్, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# "చదువుతోనే ఉజ్వల భవిష్యత్"

**- సామాజిక సేవకులు శ్రీ సాయి కుమార్**

**చేర్యాల ఆగష్టు 06 (జనంసాక్షి) :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామాజిక సేవకులు శ్రీ సాయి కుమార్ హైదరాబాద్ వారు బుధవారం స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు దాతను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొంగల ఆయిల్ రెడ్డి, ఈగ ఆంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్, సంధ్యారాణి, కవిత, స్వరూప, మేడ బోయిన కుమార్, పెంబర్ల యాదగిరి, అంగన్వాడి టీచర్ అండాలు, ఉపేందర్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం



**బిజినపల్లి ఆగస్టు 6 జనం సాక్షి:**
అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారమని పంచాయతీ కార్యదర్శి పవిత్ర అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని మూడు అంగ న్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వెంకటేశ్వర్లుతో కలిసి ఆమె పాల్గొని గర్భిణి బాలింత కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టుకోవడం వల్ల అనేక పోషకాలు కలిగి బిడ్డ ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు. అంగన్వాడి టీచర్లు రాధమ్మ, విజయలక్ష్మి, సుమతి, ఏఎన్ఎంలు కళావతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**నర్వ (జనంసాక్షి :**మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణపై పిల్లల్లో అవగాహనను పెంచటం కోసం కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ వారి సహకారంతో నర్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.మధుసూదన్ చేతుల మీదుగా ఔషద ఆయుర్వేద మొక్కలు నాటడం జరిగింది. సరస్వతి,లెమన్ గ్రాస్,తులసి,నల్లేరు, ఇన్సులిన్,శంకుపుష్ప,అశ్వగంధ, రణపాల, నేలవేము, అడ్డ సారం,పొడపత్రి మొదలైన ఇరవై ఐదు రకాల ఔషద మొక్కలు నాటడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నెలకొల్పిన కిచెన్ గార్డెన్ లోనే వాటిని నాటి సంరక్షణ బాధ్యతలను ఎర్త్ లీడర్లు గా పిలువబడే పాఠశాల విద్యార్థులకు అప్పగించారు. ప్రధానో పాధ్యాయులు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ గురించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మధుసూదన్ గారు,సిజిఆర్ ప్రతినిధి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు మన్యం,మల్లేష్,రాజు,ప్రకాష్,శ్రీశైలం, శ్రీనివాసులు, మురళి ప్రసాద్,విజయలక్ష్మి, స్నేహ,అబ్దుల్ సలీం,విద్యార్థులు పాల్గొన్నారు.





## యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

మిడ్జిల్ ఆగస్టు 6 (జనం సాక్షి)
మండల కేంద్రముతో పాటు రాణి పేట లోనీ ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. రైతులకు వ్యవసాయానికి కావలసిన అడుగు మందులు, యూరియా అందుబాటులో ఉన్నాయి రైతులు ఎవరు కూడా ఆందోళన చెందకుండా సరిపడా ఎరువులను తీసుకోవాలని కోరారు. కొందరు కావాలని యూరియా నిల్వలు లేవని ప్రచారం చేస్తున్నారు. ఎవరైనా యూరియా కొరత సృష్టిస్తే వారిపైన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రైతులకు కావాల్సిన అవసరం మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

## కెజిబివిని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి




మిడ్జిల్ ఆగస్టు 6 (జనం సాక్షి)
మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసరాలను రికార్డులను, వంటగదిని ప్రభుత్వం విద్యార్థులకు కనిపిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ఏ ఒక్క రికార్డు సక్రమంగా లేదని విద్యార్థినిలకు అందించవలసిన ఆహార పదార్థాలను మెనూ ప్రకారం అందించకుండా తక్కువ మోతాదులో అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలను అధిక మొత్తంలో పెంచింది. కానీ మిడ్జిల్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ప్రభుత్వం మార్గదర్శకాలను తుంగలో తొక్కారు అనేదానికి వంట గదిలో మెనూ ప్రకారం అందించవలసిన కూరగాయలు అందుబాటులో లేకపోవడమే కాకుండా 225 మంది విద్యార్థులకు కేవలం 19 కేజీల చికెన్ మాత్రమే అందించడం నిదర్శనం అన్నారు. దీనికంతటికి కారణం పాఠశాల ఎస్ ఓ నిర్లక్ష్య వైఖరి కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీవో గీతాంజలి, రికార్డు అసిస్టెంట్ శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ ప్రొసీడింగ్స్

నర్వ ఆగస్టు6 (జనంసాక్షి):
నర్వ మండల పరిధిలో శ్రీపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన, పేదోడికి సొంత ఇంటి కళను నెరవేర్చాలని, ఇందిరమ్మ గృహ నిర్మాణంలో భాగంగా శ్రీపురం గ్రామంలో మొదటి విడతగా ఎడుగురికి మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసరం ఎంపీడీఓ శ్రీనివాస్ చేతులమీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. ప్రొసీడింగ్ రానివాళ్ళు మాకు ఎందుకు ఇల్లు మంజూరు కాలేదని ఎంపీడీఓని అడిగి ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మంజూరు రాని వాళ్ళకు, రెండవ విడతలో తప్పకుండ వస్తాయని అధైర్యం పడవద్దని ఎంపీడీఓ తెలిపారు. గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు,సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఇండ్లు మంజూరి కానీ వాళ్ళ పేర్లు మేము మంత్రి.వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్తామని గ్రామంలో చాలా వరకు పేదవాళ్లే ఉండటం వల్లా మొదటి విడతలో అందరికి న్యాయం చేయలేక పోయమని,తప్పకుండా అర్హులైన అందరికి కొత్త ఇంటి కళను నెరవేర్చాలని మంత్రికి చాలా సార్లు చెప్పినాము మళ్ళీ గుర్తు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఈ జియస్ ఫీల్డ్ అసిస్టెంట్,యల్ వెంకటేషం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, రంగారెడ్డి నడిపి కురుమూర్తి గౌడ్,ఉమర్ ఖాన్ రాములు గౌడ్,రామకృష్ణ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఏదుల తహసీల్దార్ కార్యాలయాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- భూ భారతి దరఖాస్తుల పరిష్కారం,
- రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్



రేవల్లి, ఆగస్టు 06 (జనంసాక్షి)
గోపాల్‌పేట, ఏదుల ఉమ్మడి మండలాల తహసీల్దార్ కార్యాలయాలను బుధవారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. కీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి ఫైళ్లను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. తిరస్కరిం చిన దరఖాస్తులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలిం చాలని అధికారులను ఆదేశించారు. రికార్డు రూమ్ ను సందర్శించిన అదనపు కలెక్టర్ రికార్డుల నిర్వహణ, భద్రపరచడం సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్‌కి సూచించారు. గోపాల్‌పేట పర్యటన అనంతరం ఏదుల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట తహశీల్దార్ పాండు నాయక్, ఏదుల తహసీల్దార్ మల్లికార్జున్, డి.టి తిలక్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలతో పేదలకు లబ్ధి




మక్తల్, ఆగస్టు 06 (జనంసాక్షి)
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో ఎంతగానో నిరుపేదలకు లబ్ధి చేకూరుతున్నదని, దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపీటీసీ జి. బలరాం రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని జక్లేర్‌లో బుధవారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. గత 11 నెలల మోదీ పాలనలో లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.
గ్రామంలోని ప్రతి ఇంటికి అనేక పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వారన్నారు. ప్రజలంతా మోదీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మక్తల్ రూరల్ మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నాయకులు నరసింహులు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పై అసత్య ఆరోపణలు మానుకోవాలి



మక్తల్, ఆగస్టు 06 (జనంసాక్షి)
నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట -కొడంగల్ ఎత్తిపోతల పథకంపై రాష్ట్రంలోని కొందరు నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ జిల్లా రైతులకు సాగునీరు రాకుండా విష ప్రచారం చేస్తున్నారని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎత్తిపోతలకు 23 మే 2014 లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు, డిపిఆర్ విడుదల చేసి పైపులైన్ సర్వే చేసి రాళ్ళు కూడా పాతరు అని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్ల నేటికి సాగునీరు రాలేదని అన్నారు. ఒకవేళ న్యాయంగా ఆనాడే ఈ ఎత్తిపోతల పూర్తి చేసి ఉంటే నేడు జిల్లా మొత్తం సస్యశ్యామలం అయ్యేది అని అన్నారు. జూరాలలోని నికర జలాలతో పేట జిల్లా కు సాగునీరు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులు ప్రారంభిస్తే కొందరు రాజకీయ స్వార్థం కోసం రైతులకు మరొకసారి అన్యాయం చేయాలను చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని మేధావులు, అన్ని పార్టీల నాయకులు రాజకీయాలు పక్కకు పెట్టి ఈ ఎత్తిపోతల తొందరగా పూర్తి అవుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తర తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ నాయకులు ఎత్తిపోతలు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు పూర్తి చేయుటకు అన్ని పార్టీల నాయకులు కలిసి కట్టుగా పనిచేసినట్లు ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులు, వేదపులు అందరూ మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల మరియు పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి చేపించి జిల్లా రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వంతో పని చేయించుకోవాలని కోరారు.

## కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేసేలా చర్యలు

నాలుగు రోజుల్లో సిద్ధం చేయాలని, వచ్చే సోమవారం నాటికి పటాన్‌చెరు నియోజకవర్గంలోని మొత్తం 422 పోలింగ్ కేంద్రాల మ్యాపులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, ఈఆర్ఓ పటాన్‌చెరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి అల్ప సంఖ్యవర్గాల సంక్షేమశాఖ అధికారి దేవుజా, పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల సహాయ రిటర్నింగ్ అధికారులు, జీహెచ్ఎంసి, అధికారులు పాల్గొన్నారు.

# కోటకొండలో సారా తయారీ అరికట్టాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):
నారాయణపేట మండలం కోటకొండ తాండల్లో తయారీ అవుతున్న నాటు సారాను అరికట్టాలని బిజెపి నాయకులు బుధవారం నారాయణపేట ఎక్సైజ్ సీఐ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సారా వల్ల ప్రజలు ముఖ్యంగా యువకులు ఆరోగ్యం పాడు చేసుకో వడమే కాకుండా ఇల్లు గుల్ల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సారా తయారీని అమ్మకాలను అరికట్టాలని కోరారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బిజేవైఎం జిల్లా నాయకుడు చెన్నప్ప యాదవ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సాక ప్రవీణ, సంతోష్ పాల్గొన్నారు.

# చలో కొండారెడ్డి పల్లి విజయవంతం చేయాలి

**– జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**



**కల్వకుర్తి ఆగస్ట్ 06(జనం సాక్షి)** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తహశీల్దార్ ఇబ్రాహీంకు బిజెపి పార్టీ తరపున వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ ఇబ్రాహీం బుధవారం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి స్థానిక నాయ కులు వినతి పత్రం అందజేశారు. ముందుగా బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో స్థానిక పాలమూరు చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో ర్యాలీగా రఘుపతి పేట చౌరస్తా శివాజీ చౌక్‌లో ఏర్పాటు చేసిన సభలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఆచారి మాట్లాడుతూ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అదికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీలు రైతులకు రైతు బంధు 15 వేలు, వృద్దులకు 4 వేల పెన్షన్, వికలాంగులకు 6 పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ వివాహానికి తులం బంగారం ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని అన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఈనెల 15 తేదీ లోపు ఇచ్చిన హామీలను అమలు చెయ్యాక పోతే ఈనెల 30 చలో కొండారెడ్డి పల్లి కీ వృద్దులు, వికలాంగులు, వితంతువులతో నియోజకవర్గం ముఖ ద్వారం కడ్తల్ నుంచి ముఖ్య మంత్రి సోంత ఊరు కొండారెడ్డి పల్లకి ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. అనతరం ర్యాలీగా తరలి వెళ్ళి తహశీల్దార్ ఇబ్రాహీం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బిజెపి నాయకులు బండేలా రామచంద్రారెడ్డి, కండె హరిప్రసాద్,రాంభూపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్,శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, శ్యామ్, గుండోజు గంగాధర్, వివేకానంద, నరేష్ గౌడ్, సురేందర్ గౌడ్, పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అర్హత ఉన్న పథకాలు అందని ప్రజలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ ఇంచార్జి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా

## డా. రవికుమార్ నాయక్ బాధ్యతలు స్వీకరణ



**నాగర్ కర్నూల్ ఆర్సీ, ఆగస్టు 6(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కెవి. స్వరాజ్యలక్ష్మి డిప్యూటేషన్‌పై కూకట్ పల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారినిగా వెళ్తున్న సందర్భంగా ఇంచార్జ్ జిల్లా వైద్య మరి ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ రవికుమార్ నాయక్ బుధవారం నాడు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డా. స్వరాజ్య లక్ష్మి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా తన పదవీకాలంలో జిల్లాలో చేపట్టిన పలు ప్రజారోగ్య కార్యక్రమాలు, వ్యాధి నివారణ చర్యలు, వైద్య సదుపాయాల అభివృద్ధికి తీసుకున్న చర్యలను సిబ్బందితో గుర్తు చేసుకున్నారు. ఇంచార్జీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటాను. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తాను అని అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఇంచార్జ్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవికుమార్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## తల్లిపాలే అమృతం తల్లిపాలే ముద్దు డబ్బా పాలు వద్దు



**కృష్ణ, ఆగస్టు 6 (జనం సాక్షి):** శిశువుకు తల్లి పాలే అన్నిటి కన్నా శ్రేయస్కరమని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు. బుధవారం కృష్ణ మండలం పరిధిలోని కున్సి ,చేగుంట, గుడేబ ల్లూర్, ముడుమాల్,కుసుమూర్తి గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందిలు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని మండలంలోని అంగన్వాడీ కెంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. చిన్నారులకు మార్కెట్ డబ్బా పాలు పట్టించొద్దని తెలిపారు. బిడ్డకు తల్లిపాలను తప్పనిసరిగా ఇవ్వాలని అప్పుడే శిశువు ఆరోగ్యవంతంగా పెరుగుతారని అన్నారు.పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలి అది బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది .ఆ పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ,స్కూలు టీచర్స్, పంచాయతీ సెక్రెటరీ , ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ,అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయాలు, ఏఎన్ఎంలు ,,ఆశా కార్యకర్తలు , గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## కొమ్ము నరసింగరావు ఆధ్వర్యంలో చెక్కుల అందజేత

**చేర్యాల ఆగష్టు 06 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణానికి, చేర్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల సీనిమాటొగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో 4.82.000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో చేర్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి ఖాజా, ఒగ్గు మల్లెశం, బుట్టి యాదగిరి, వెలగల దుర్గయ్య, తాటిపాముల పర్శ రాములు,తుమ్మలపల్లి శ్రీనివాస్,వెలగల రాజు,పచ్చిమండ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరి నారు దొంగతనం వ్యక్తిపై కేసు నమోదు

**రేవల్లి, ఆగస్టు 06 (జనంసాక్షి)** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన దొడ్డి జన్నయ్య పొలము నుండి మంగళవారం రాత్రి 05.06.2025 రోజు పొలంలో వరినారును అదే గ్రామానికి చెందిన ఒగ్గు రాములు అతని తల్లి మల్లమ్మ ఎవరికి తెలియకుండా తీసుకెళ్లడంతో మరుసటి రోజు బుధవారం జనయ్య అతని ఇంటికి వెళ్ళి ఎందుకు అడగకుండా వరినారు తీసుకెళ్లావు అని అడగగా, ఒగ్గు రాములు అతని తల్లిదండ్రులు కోటయ్య కలిసి దొడ్డి జనయ్య పై దాడి చేసి కొట్టారు. దొడ్డి జనయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

## వివాహిత మహిళ అదృశ్యం కేసు నమోదు

**ఉర్కొండ ఆగస్టు 6, (జనం సాక్షి)** వివాహిత మహిళ అదృశ్యం అయిన సంఘటన మండలంలోని జాకినాలపల్లి గ్రామములో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే మరతమ్మ (33) భర్త పేరు పోలే బాలస్వామి ఆగస్టు 1 తేది నుండి కనపడడం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు.

## ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శిగా డాక్టర్ తోట శ్రీనివాసులు



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 6(జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా పాఠశాల క్రిడా సమాఖ్య ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శిగా డాక్టర్ తోట శ్రీనివాసులు నియమితులు అయ్యారు. బుధవారం డిఇఓ కార్యాలయంలో డిఇఓ అబ్దుల్ ఘని ద్వారా నియామక పత్రం అందుకున్నారు. ఎస్ జిఎఫ్ కార్యదర్శిగా శ్రీనివాసులు నియామకం పట్ల ఎం.ఇ.ఓలు, డివైఎస్ఓ జితేందర్, జిహెచ్ఎం జిల్లా సంఘము, వ్యాయామ ఉపాధ్యాయులు సంఘాలు అభినందించారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా నోడల్ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ**



**వీపనగండ్ల, ఆగస్టు7 (జనం సాక్షి)** వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దావకాన పనులను జిల్లా నోడల్ వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న పల్లె దావకాన పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. చిన్న పిల్లల టీకాలు, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిం చాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తం : ఎస్సై



**ఉర్కొండ ఆగస్టు ,(జనం సాక్షి) :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఉర్కొండ ఎస్సై కృష్ణ దేవ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాల ఆవరణలో సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నా యని వ్యక్తిగత బ్యాంకు వివరాలు ఎవరికి వెల్లడించరాదని, మీకు గిఫ్టులు వచ్చాయని గాని, బ్యాంక్ అకౌంట్, మొబైల్ సిమ్ కేవైసీ చేయాలని కానీ ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు స్పందించరాదని ఎస్ఐ కృష్ణదేవ తెలియజే శారు. అనంతరం పోటీ పరీక్షలు నిర్వించి బహుమతులను అందజేశారు.

## నులి పురుగుల నివారణకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్ట్ 6 (జనం సాక్షి):** ఈనెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా 1 నుంచి 19 ఏండ్ల లోపు పిల్లలందరికీ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రాలు వేయించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో ఈనెల 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమ నిర్వహణ సందర్భంగా జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు మొత్తం ఒక లక్ష 92,695 మందిని గుర్తించడం జరిగిందని తెలిపారు. పిల్లల వ్యక్తిగత పరిశుభ్రతపై చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. పాదరక్షకులు లేకుండా ఆడటం బహిరంగ మలవిసర్జన మురికి చేతులు ద్వారా నులిపురుగులు పిల్లలకు సోకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన పారిశ్రామికవేత్త కే కిషోర్ కుమార్

**మానవపాడు, ఆగస్టు (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, మాజీ వైస్ ఎంపీపీ టి సోమన్న గౌడ్ కు హార్ట్ స్టాక్ సర్జరీ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఇదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత కే కిషోర్ కుమార్ బుధవారం మలక్ పేటలో ఉన్న యశోద హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అతనితో మాట్లాడుతూ,ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## బిజ్వారంలో తల్లిపాల వారోత్సవాలు




**మల్దకల్ ఆగస్టు 6 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారంగ్రామంలో బుధవారం అంగన్వాడి కేంద్రంలోతల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఏఎన్ఎం అజుబామాట్లాడుతూ గర్భవతి ఉన్నప్పుడు మంచి పోషక విలువల కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే సంవత్సరం లోపు ముర్రుపాలు పట్టించటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని,ఐదు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,ఆరు నెలల తర్వాత అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాలు వరకు ఇవ్వాలన్నారు. గర్భవతిగా ఉన్న ప్పుడు తీసుకోవలసిన సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పార్వతమ్మ, అనంతమ్మ,లక్ష్మమ్మ, వరలక్ష్మి, ఏఎన్ఎం మరియమ్మ,ఆశ వర్కర్స్ కాంతమ్మ,జగదీశ్వరి,జ్యోతి, భారతి,తల్లులు ఆయలు తదితరులు పాల్గొన్నారు.

## 3 తులాల బంగారు, 70 వేల నగదు దోచుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

**- దొంగతనం కేసును చేదించిన రేవల్లి పోలీసులు**

**- పోలీసు వారిని సన్మానించిన గ్రామస్తులు**

**రేవల్లి, ఆగస్టు 06 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని గౌరీదేవి పల్లి గ్రామానికి చెందిన గడ్డంపల్లి నారమ్మ భర్త కృష్ణారెడ్డి, వయసు 80 సంవత్సరాలు, నారమ్మ ఇంట్లో దాచుకున్న 70 వేల నగదు రూపాయలు, మూడు తులాల బంగారు నగలు గుర్తుతెలియని వ్యక్తులు దొంగ దానం చేయడంతో మంగళవారం నారమ్మ దాచుకున్న నగదు వస్తువులు కనిపించకపోవడంతో రేవల్లి మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ వారు క్లూస్ టీం పరిశీలించారు. మరుసటి రోజు బుధవారం నగదు మరియు వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిముందు పడేసి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గౌరీదేవి పల్లి గ్రామస్తులు పోలీసు వారిని శాలువాతో సన్మానించారు.




## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**– బీసీ జాగృతి సేన**

**జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీసీ జాగృతి సేన నాయకులు పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతిని పురస్కరించుకొని బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో బాదేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ జాగృతి సేన నియోజకవర్గ, జడ్చర్ల మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, గొడుగు నరసింహులు మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, నాన్ ముల్కీ ఉద్యమంలో జయశంకర్ సార్ కీలక పాత్ర వహించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని తెలిపారు. జయశంకర్ సార్ కలలుగన్న సామాజిక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా ముందుండి పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు.



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పేట్ శేఖర్, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, పట్టణ అధ్యక్షులు శివరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలన



**జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి బోనాల నిర్వహణకు బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి తో కలిసి పోచమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ నెల 19న నిర్వహించే శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా దేవాలయం ప్రాంగణంలో ఏర్పాట్లలో భాగంగా దేవాలయ పరిసరాలను శుభ్రం చేయించేందుకు, తగు ఏర్పాట్లను పరిశీలించారు. కౌన్సిలర్ కుమ్మరి రాజు దేవాలయ ప్రాంగణంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య చౌహన్, జ్యోతి రెడ్డి, నాయకులు కోనేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 11వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ముగ్గు వేసే కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి పాల్గొని ముగ్గు పోయించి, భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జ్యోతి రెడ్డి, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, నాయకులు బుక్క వెంకటేశం, ఎంఏ మాలిక్ షాకీర్, మాజీ వార్డు సభ్యులు జగదీశ్ చారి, గుండు చంద్రమౌళి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**వెల్దండ ఆగస్టు 06 (జనంసాక్షి :**
తల్లిపాలే శిశువుకు ఆరోగ్యం కలుగుతుందని సూపర్వైజర్ శ్రీమతి పేర్కొన్నారు. వెల్దండ మండలంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలను తప్పనిస రి తాపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కువగా పాలు గుడ్లు పండ్లు వివిధ రకాల చిరుధాన్యాలతో కూడిన వంటకాలను తీసుకోవాలని వివరించారు. ప్రతి బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ ఏఎన్ఎం జాంగిర్ బి, ఆశాలు పద్మ, సుజాత, అనురాధ, బాలమణి, అంగన్వాడి టీచర్లు మాసమ్మ,మెర్లిన్,అలివేలు,మల్లమ్మ,శివలీల పాల్గొన్నారు.

## ధర్మవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

**- ప్రధానోపాధ్యాయులు ప్యాట్ల లక్ష్మిరెడ్డి**

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 6 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని ధర్మవరం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కొరకు పాఠశాల ఆవరణంలో మాక్ పోలింగ్ నిర్వహణ నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు ప్యాట్ల లక్ష్మీ రెడ్డి తెలిపారు. స్కూల్ పబ్లిక్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ పబ్లిక్ లీడర్, స్పోర్ట్స్ కెప్టెన్, స్పోర్ట్స్ వైస్ కెప్టెన్ ఎన్నికల నిర్వహణ కొరకు నోటిఫికేషన్ విడుదల చేయడమైనది ఆయన అన్నారు.ఈనెల 6న నోటిఫికేషన్ విడుదల,7 నుండి 11 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన అనంతరం అభ్యర్థుల పేర్లు ప్రకటన, 13న ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి 3:30 గంటల వరకు ఓట్ల లెక్కింపు, అనంతరం గెలిచిన అభ్యర్థుల ప్రకటన, తద్వారా ప్రమాణ స్వీకారం



ఉంటుందని ఎన్నికల అధికారిగా ప్రధానోపాధ్యాయులు ప్యాట్ల లక్ష్మీరెడ్డి వ్యవహరిస్తారని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల, ఆగస్టు 6 (జనంసాక్షి):**
ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డబ్బాలో వేసి మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అప్పగించాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి సూచించారు.బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డితో కలిసి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఇండ్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింపు చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల మందును స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల మధ్య మురుగునీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, కొబ్బరి బొండాలు, నీటి తొట్టిలు, పాడైపోయిన టైర్లలో మురుగునీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. వార్డులో ఎక్కడైనా సమస్య ఉంటే మున్సిపల్స్ ఇబ్బందిని, తనను సంప్రదించాలని సూచించారు. కాలనీవాసులు, వార్డు ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రిసర్వే ప్రాజెక్టులో అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయాలి - కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 6 (జనం సాక్షి)**
భూముల రి సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూముల రి సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానిలు,



మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రిమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీ క్ష నిర్వహించారు.

పైలట్ ప్రాజెక్టు ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూ పాలని అధికారులకు ఆదేశించారు . భవిష్య త్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని కలెక్టర్ సూచించారు. రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్‌డిఓ కార్యాల యానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబ ంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్( రెవిన్యూ) మాధురి, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్, అందోల్ ఆర్డిఓ పాండు, తహసిల్దార్ మధుకర్ రెడ్డి, ఎంపీడీవో రాజేష్ కుమార్ ఉన్నారు.

# జయశంకర్‌కు ఘన నివాళి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నారాయణపేట కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ .సదాశివ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, వ్యాపారస్తులు,సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**

**వీపనగండ్ల ఆగస్టు 7 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆశయం కోసం పనిచేసే వ్యక్తులలో జయశంకర్ ఒకరని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ నమ్మిన సిద్ధాంతం కోసం తెలంగాణ ఏర్పాటు వరకు అలుపెరిగిన పోరాటం చేసిన వ్యక్తి అని అన్నారు.

# ఎయిర్ బ్రేక్ స్విచ్‌ను మార్చండి



**పాపన్నపేట, ఆగస్టు 06 (జనంసాక్షి) :**
కుర్తివాడ మెయిన్ రోడ్డు నుండి కొత్తపల్లి వరకు సుమారు నాలుగు కిలోమీటర్లు 33 కె.వి విద్యుత్ లైన్ పొడిగింపు జరుగుతుండగా కుర్తివాడ బస్సు స్టాప్ వద్ద ఎయిర్ బ్రేక్ స్విచ్ ఏర్పాటు చేయడం వలన తమకు అపాయం కలిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పాఠశాలలకు,కళాశాలలకు,వివిధ పనుల నిమిత్తం గ్రామస్థులు బస్సు కోసం వేచి ఉండే జన సంచార ప్రాంతంలో దీనిని నిలిపివేసి, మరోచోట ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విద్యుత్ అధికారులను కోరారు. చెట్ల మధ్యలో విద్యుత్ లైన్ ఉండడం వలన మెరుపులు రావడమే కాకుండా వానాకాలం లో కిందివరకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# లద్నూర్ రిజర్వాయర్‌ని వెంటనే నింపి కాలువల ద్వారా చెరువులను నింపాలి

## - బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. బొంగోని సురేష్ గౌడ్

**చేర్యాల ఆగష్టు 06 (జనంసాక్షి) :**
లద్నూర్ రిజర్వాయర్‌ని వెంటనే నీటితో నింపి కాలువల ద్వారా చెరువులను నింపాలని డిమాండ్ చేస్తూ మద్దూర్ మండల బీజేపీ అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం



రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ మద్దూరు మండల రైతులు వర్షాలు లేక వేసిన నాట్లు ఎండిపోతూ, మొక్కజొన్న, పత్తి చేన్లు వాడి పోతుండటంతో రైతుల కళ్ళలో నీటికి బదులు రక్తం వస్తుంటే స్థానిక పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ఏమాత్రం సోయి లేదని, ఈ ప్రాంతం మీద సవితి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు, రిజర్వాయర్ ని వెంటనే నీటితో నింపకుంటే రైతులందిరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి స్వీకారం చూడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ ఇచ్చి వెంటనే నీటి విడుదల చేయాలని ధర్నా చేయడంతో స్పందించిన తహసీల్దార్ నీటి విడుదలకు తగు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బియ్య రమేష్,ఊట్ల రాంచంద్రారెడ్డి, సాయి కిరణ్, యాచారేణి శ్రీకాంత్, పైసా బాల కృష్ణ, మ్యాక సుదర్మ,చింతల చందు, అల్లా శ్రీకాంత్, మెతుకు శివారెడ్డి, అల్లా భీరయ్య, బొల్లు రాజు, బాబు, సందీప్, ఏలూరి శివ కుక్కల కనుకయ్య, రవి, రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఆత్మహత్యాయత్నం..

## - మనస్థాపానికి గురై నడిరోడ్డుపై ఒంటిపై పెట్రోల్ పోసుకొని,తాగిన యువకుడు

**నంగునూరు ఆగస్టు 6 (జనం సాక్షి)**
ఇందిరమ్మ ఇల్లు రాలేదని మన స్థాపనికి ,గురై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది .సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో వర్దోలు శ్రీకాంత్ అనే యువకుడు తనకు ఇందిరమ్మ ఇల్లు పేరు మొదటి దృష్టిలో వచ్చింది కానీ మళ్ళీ తన పేరు లిస్టులో లేకుండా చేశారన్నారు. ఇద్దరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని తాగడం జరిగింది. అసలైన లబ్ధిదారులకు కాకుండా



అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో సరిత వచ్చి వారికి నచ్చచెప్పి 108 ద్వారా సిద్ధిపేట ఆసుపత్రికి తరలించారు.

# మొక్కలు నాటడం అందరి బాధ్యత

## - మండల స్పెషల్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్

**శివ్వంపేట ఆగస్ట్ 06 జనంసాక్షి:**



మొక్కలను నాటి వాటిని సంరక్షించడం సమాజంలోని అందరి బాధ్యత అని మండల స్పెషల్ ఆఫీసర్ ప్రతాప్ సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు వన మహోత్సవ కార్యక్రమ ంలో భాగంగా మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామంలో స్థానిక ఎంపీడీవో వెంకటలక్ష్మితో కలిసి బుధవారం ప్రత్యేక అధికారి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని మురికి కాలువలను, పాఠశాలను, సందర్శించి పరిశీలించారు. ఆ తర్వాత పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. అంగన్వాడి కేంద్రాన్నీ తనిఖీ చేసి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ మనమందరం ఇప్పుడు కాలుష్య సమాజంలో నివసిస్తున్నామని, దీనిని నిర్మూలించాలంటే చెట్లను నాటి హరిత సమాజాన్ని నెలకొల్పడమే కర్తవ్యంగా పెట్టుకోవాలన్నారు. పంచాయతీ సెక్రెటరీ వీణా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాధర్నా ఏర్పాట్లను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 6 (జనం సాక్షి):**
ఈనెల 7వ తేదీన ఉదయం 11:00 గంటలకు బిఆర్ఎస్ రైతు మహాధర్నా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే రైతు మహాధర్నా ఏర్పాట్లను బుధవారం బిఆర్ఎస్ నాయకులతో కలసి రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాల ని విజ్ఞప్తి చేశారు. ఈ రైతు మహాధర్నకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరుకానున్నారు. వీరితోపాటు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు పాల్గొననున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భీమరి కిషోర్, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగ. నరేందర్, నాయకులు లింగారెడ్డి ప్రభురెడ్డి, సోములు,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# బీసీ వర్గాల సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు సాదుల పవన్ కుమార్

**నంగునూరు, ఆగస్టు 6 (జనం సాక్షి)**
బీసీ వర్గాల సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా పోరాటం చేస్తున్నదని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న చలో ఢిల్లీ, బీసీ హక్కుల పోరాటం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పవన్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో బీసీ గణన చేపట్టిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీలకు ప్రాముఖ్యత, గుర్తింపు, సాధికారత కల్పించాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీఉద్యమిస్తోందని పేర్కొన్నారు. అయితే ఇది కేవలం తెలంగాణ స్థాయిలో మాత్రమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా చర్చకు తీసుకురావాల్సిన అంశమని చెప్పారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులు, బడుగు వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు పట్టణ అధ్యక్షుడు సాదుల సాయి ప్రతాప్, ఎన్ ఎస్ యు ఐఅసెంబ్లీ ఇంచార్జ్ రాకేష్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ ,జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ, కర్రె మధు, నాయకం.సాయి కుమార్ పాల్గొన్నారు.

